# సర్దార్ సర్వాయి పాపన్న

## దళిత బహుజన విప్లవ వీరుడు




కొంపెల్లి వెంకట్ గౌడ్

# సర్దార్ సర్వాయి పాపన్న

## దళిత బహుజన విప్లవ వీరుడు

కొంపెల్లి వెంకట్ గౌడ్

ప్రచురణ:

తెలంగాణ బ్లాక్ వాయిస్

హైదరాబాద్ - తెలంగాణ

www.facebook.com/telanganablackvoice
www.telanganablackvoice.org

సర్దార్ సర్వాయి పాపన్న
దళిత బహుజన విప్లవ వీరుడు

© కొంపెల్లి వెంకట్ గౌడ్

ఒరిజనల్ పాపన్న చిత్రం సేకర్త : జగదీష్ మిట్టల్

ప్రథమ ముద్రణ : జనవరి, 2003
రెండవ ముద్రణ : ఆగస్ట్, 2005
మూడవ ముద్రణ : ఫిబ్రవరి 2014

కవర్ ఇల్లస్ట్రేషన్ : Gangadhar Toparapu
కవర్ డిజైన్ : జోశ్యభట్ల సుజిత్ కుమార్

డిటిపి, లేఅవుట్ : రాంపల్లి మహాలక్ష్మి

ముద్రణ : చరిత ప్రింటర్స్, అజామాబాద్, హైదరాబాద్
ఫోన్ : 040 27678411
సోల్ డిస్ట్రిబ్యూషన్ : SAHACHARA BOOK MARK,APHB,
SHOP NO:29, BLOK:5, NEAR
SUNDARAYYA PARK,
BAGH LINGAMPALLY
98483 48173

పుస్తకాలకు: విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు, నవోదయ, ప్రజాశక్తి, దిశ, పాలపిట్ట
విశాల్ బుక్ సెంటర్ నల్లకుంట-9848492859,
విశాల్ బుక్ సెంటర్, శివం రోడ్.040-60506888

e-book www.kinige.com

my sincere thanks to:

Puligilla Prakash Chary – Congress Party leader

Puligilla Narasimha Chary – Hyderabad

Yasasve hr Consulting Services ,102 first floor, Aries plaza, behid chandana Brothers, Mehidipatnam– 9849475463, Hyderabad. 9949540370

Manchirevula Narendar Chary – 9392532081

Bhavani Jewelers & Furniture -Hyderabad

## నా ప్రత్యేక కృతజ్ఞతలు

తెలంగాణ నుండి చేసిన అసాధ్యమనుకుంటున్న పనులను చేసి,
యింకా మన మహనీయుల ఆత్మకథలు రూపకల్పనలో చేదోడుగా నిలుస్తున్న
రాంపల్లి మహలక్ష్మికు...

గ్రాఫిక్ డిజైనింగ్‌కు సహకరిస్తున్న జోశ్యభట్ల సుజిత్‌కుమార్ కు...

బ్యాక్ కవర్ క్యారికేచర్లు వేస్తున్న శంకర్ కార్టూనిస్ట్ యెలియాస్ పామర్తి శంకర్ గౌడ్‌కు...

'తెలంగాణ బ్లాక్ వాయిస్' కాన్సెప్ట్‌ను ముందుకు నడిపిస్తున్న
డా. హరికాంత్‌కు....

రాంపల్లి మహలక్ష్మి చేసిన వర్క్స్:

సర్దార్ సర్వాయిపాపన్న పాటలు(ఆడియో) తెలంగాణ గౌడ్‌ల ఇంటిపేర్లు

బిసి ఉద్యమ పాటలు, తెలంగాణ గౌడ్ కల్లుపాట(ఆడియో)

మాట-ముచ్చట(శ్రీ ధర్మభిక్షం ఆత్మకథ)

నోములసార్-అన్‌టోల్డ్ లెసన్స్(ఆత్మకథ)డి.కృష్ణమోహన్‌శర్మతో కలిసి.

వొడువని ముచ్చట(ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆత్మకథ)

వొడువని ముచ్చట,ఆడియో బుక్ (ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆత్మకథ)

## చరిత్ర పరిశోధనలో ...


| | |
|---|---|
| పాపన్న చరిత్ర పుస్తకం నేపథ్యం | 5 |
| ఆనాటి సమాజ స్థితిగతులు | 9 |
| పాపన్న తిరుగుబాటు తత్వానికి మూలాలు | 13 |
| పాపన్న వీర విహారం | 17 |
| బహుజన రాజ్యాధికారానికి ప్రతీక | 24 |
| ధూల్మిట్ట వీరశిలపై నున్న శాసనము | 27 |
| పాపన్న కట్టించిన కోటలు, బురుజులు | 30 |
| చరిత్రకారులు ఏమన్నారు? | 37 |
| వెలమ కుల గురువులు చెప్పే కథ | 42 |
| పాపన్న బహుజన తత్వం | 45 |
| పాపన్నకు చరిత్రకారులు చేసిన ద్రోహం | 49 |
| అంధత్వంలో అణగారిన కులాలు | 54 |
| చరిత్రకు సజీవ సాక్ష్యాలు | 58 |
| **Refference** | **69** |
| అనుబంధం | 70 |

# పాపన్న చరిత్ర పుస్తకం నేపథ్యం

దాదాపు రెండు సంవత్సరాల పరిశోధన (రిఫరెన్స్‌బుక్స్, ఫీల్డ్ వర్క్)తర్వాత పుస్తకంగా 2003లో పుస్తకంగా తీసుకొచ్చాను. అప్పటి హెూం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్, డిజిపి పేర్వారం రాములు, మరికొంత మంది ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. తర్వాత పాపన్న చరిత్రను పాటల రూపంలో తీసుకువచ్చాను.

తెలుగు సాహిత్యంలో జానపద పరిశోధనా పితామహుడుగా పేరుగాంచిన డా. బిరుదురాజు రామరాజు తన పరిశోధన (పి.హెచ్‌డి,థీసిస్-జానపద గేయ సాహిత్యం) గ్రంథంలో పాపన్న చరిత్ర గురించి విపులంగా చర్చించి పుస్తకంగా వెలు వరించడంతో యెక్కువ మందికి తెలిసే అవకాశం కలిగింది. బుడ్డిగ ఆదినారాయణ మూర్తి గౌడ్ పరిశోధించి'సమగ్ర గౌడుల చరిత్ర' అనే గ్రంథంలో పాపన్న గురించి రాసి గౌడ్‌లకు చరిత్ర పరిచయం చేశాడు.

అన్ని వివిధ పుస్తకాల్లో వచ్చిన సమాచారమే అప్పటికి వున్నది. పాపన్న మీద వున్నంత మేరకు సమగ్ర పుస్తకం లేదు. ఈ లోటును పూరించడానికి చరిత్ర పరిశోధనకు పూనుకున్నాను. మొట్ట మొదటి సారిగా పాపన్న శిల్పాలు ధూళ్‌మిట్ట(నాశగోని రాజయ్యగౌడ్ శెలక)లో దొరికాయి. ఈ శిల్పాల మీద చెక్కిన అక్షరాలను పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ పివి పరబ్రహ్మశాస్త్రి పర్కిష్కరించి పాపన్న వీరత్వాన్ని తెలిపే శిల్పాలని దృవీకరించారు.

మొదటి దశలో విదేశీ వీరులను మోసుకొని తిరిగే విప్లవ, ప్రజాసంఘాలు పాపన్న చరిత్రను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఫూలెని యెత్తుకున్న బిసి సంఘాలు ,మేధావులు కూడా చారిత్రిక అవగాహణ లోపంతో పట్టించుకోలేదు.

A Social History of Deccan Eight Indian Lives1300-1761-Richard m.Eaton అనే పుస్తకానికి కవర్ పేజీ పాపన్న, మొదట 2005లో, రెండోసారి 2008లో ముద్రణ అయింది. దీన్ని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ హిస్టరీ ప్రొఫెసర్ రాశాడు. ఈ గ్రంథం ప్రపంచ వ్యాప్తంగా 48 లక్షలకు పైగా అమ్ముడుపోయింది. పాపన్న చరిత్ర రచనలో భాగంగా లండన్ నుంచి రచయిత ఖిలాషాపూర్(వరంగల్ జిల్లా)సందర్శించి పాపన్న కోటలో వున్న నడిమి బురుజు ఫోటోను తీసుకొని పుస్తకంలో ప్రింట్ చేశాడు. అప్పటికే

అంటే 2003లో నేను పరిశోధించిన రాసిన ఇదే పుస్తకం వచ్చింది. సహజంగా చరిత్రకారులు యెవరైనా సరే వీరుల మీద స్థానికంగా వచ్చిన చరిత్రలకు ప్రముఖ స్థానం కల్పించే ప్రయత్నం చేస్తారు. ఇంగ్లిష్ చరిత్రకారుడు యిక్కడికి వొచ్చినప్పుడు అతన్ని ఉస్మానియా లేదా కాకతీయ యూనిర్సీటీకి చెందిన చరిత్ర ప్రొఫెసర్లు గైడ్ చేసే అవకాశం వున్నది. అయితే వీరు అప్పటికే పాపన్న మీద పుస్తకం వచ్చిందని గానీ, రచయిత గురించి గానీ చెప్పలేదు. దీంతో పాపన్న చరిత్రకు ప్రపంచ చరిత్రలో ద్రోహం జరిగింది. యెట్లా అంటే ఈటన్(Richard m.Eaton) చరిత్రకారుడు కేవలం యింగ్లిష్‌లో వచ్చిన చరిత్ర గ్రంథాల ఆధారంగా రాశాడు. నేను ఆయా గ్రంథాలతో పాటు జానపద సాహిత్య గ్రంథాలు, జానపదుల ద్వారా మౌకిక చరిత్ర, ఫీల్డ్ వర్క్ ద్వారా చారిత్రక ప్రదేశాలు, కోటలు, శిల్పాలు సేకరించి రాశాను.

ఈటన్(Richard m.Eaton) తన గ్రంథంలో పాపన్న కాలం1675-1710 అని వుంటే నా పరిశోధనలో1650-1709 అని తేలింది. తెలుగులో వచ్చిన ఈ పుస్తకం పరిచయమై వుంటే తాను రాసిన గ్రంథంలో పాపన్న చారిత్రక ప్రదేశాలు,కోటలు,శిల్పాలు,జానపద సాహిత్యలో వున్న వివరాలు చేర్చి వుండేవాడు. దానివల్ల చరిత్రకు మరికొంత సమగ్రత వొచ్చి ప్రపంచ వ్యాప్తంగా తెలిసేది. ఇంత జరిగినా దశాబ్ద కాలంగా చరిత్రలో వరల్డ్ బెస్ట్ సెల్లర్‌గా వెలుగొందుతున్న గ్రంథానికి కవర్ పేజీ పాపన్నదే కాబట్టి చరిత్ర దాచేస్తే దాగదని మరోసారి రుజువైంది.

తెలుగుజాతి చరిత్రలో సర్వాయి పాపన్న చరిత్రకు సంబంధించి వున్నంతలో సమగ్ర సమాచార గ్రంథం యిది వొక్కటే. ఉత్సాహవంతులైన చరిత్ర పరిశోధకులు ముందుకు వచ్చి ప్రయత్నిస్తే బాగుంటుంది.

తెలంగాణలో మనకాలం వీరుడైన పాపన్న, సామాజిక విప్లవ యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి రాబోయే తరాలకు అందించే ప్రయత్నం చేసే బాధ్యత మన మేధావుల మీదే వున్నది

-కొంపెల్లి వెంకట్ గౌడ్

# ఆనాటి సమాజ స్థితిగతులు

ప్రపంచ చరిత్రలో యే రాచరిక వ్యవస్థలోనైనా బలమున్నవాడిదే రాజ్యం. బలమున్నవాడిదే న్యాయం, చట్టం. ప్రజాభిప్రాయానికి స్థానం లేదు. ప్రజలకు వాక్కులేదు. ముఖ్యంగా ఇండియా ఉపఖండాన్ని పాలించిన అన్ని రాచరిక వ్యవస్థల్లోనూ యిదే పద్ధతి కొనసాగింది. గోల్కొండ కుతుబ్‌షాహీ వంశంలో చివరివాడైన సుల్తాన్ అబుల్‌హసన్ తనాషా రాజ్యాన్ని కోల్పోయాడు. మొఘలులు గోల్కొండతో పాటు తెలుగు ప్రాంతాన్నంతటిని స్వాధీనం చేసుకున్నారు. క్రీ.శ. 1635-36లో అహ్మద్‌నగర్, క్రీ.శ.1687లో గోల్కొండ మొఘలుల ఆధీనంలోకి వచ్చాయి.

రాజ్యవిస్తరణకై ఔరంగజేబు దక్కన్‌పై దాడి చేసేనాటికి అంటే క్రీ.శ. 1656 నాటికి గోల్కొండ సిరిసంపదలతో పంటలు, ధనరాసులతో విరాజిల్లుతున్నది. ఔరంగజేబు గోల్కొండను దోచుకోవాలనుకోవడానికి ప్రధాన కారణం యిక్కడున్న అశేషమైన ధనసంపద. నిత్యం జరిగే మరాఠా తిరుగుబాట్ల వలన మొఘలు సైన్యం క్షీణించింది. ఔరంగజేబు తన సైన్యాన్నిబలోపేతం చేసుకోవడానికి, ఆయుధాలు సమకూర్చుకోవడానికి ధనం కావలసి వచ్చింది. మొఘలుల ఆధీనంలో వున్న అన్ని ప్రాంతాలకంటే గోల్కొండ ప్రాంతం సుభిక్షంగా వున్నది. మొదట గోల్కొండ ప్రాంతంలో వున్న అశేషమైన సంపదకు ఆకర్షితుడైన ఔరంగజేబు తన కుతంత్రములతో గోల్కొండ రాజ్యాన్ని విచ్ఛిన్నం చేయపూనుకున్నాడు. తన సైన్యంతో దాడులు కొనసాగిస్తూ అంతర్గత కలహాలు సృష్టించాడు.మొగల్‌పాలకులు యేలిన అన్ని కాలాలలోనూ, కుట్రలు, కుటుంబ హత్యలు ప్రధాన భూమిక పోషించాయి. పోరాటపటిమ కంటే కుట్రపూరిత చర్యల వల్లనే యెక్కువ మంది పాలకుయ్యారు. యిదే పద్ధతిని అనుసరించాడు ఔరంగజేబు. గోల్కొండ మీదకి దాడికి వస్తూ ఔరంగజేబు తానెన్నడూ చూడని దృశ్యాన్ని చూసి ఆశ్చర్యానందాలతో పులకించి తండ్రికి వుత్తరం రాసుకున్నాడు.

“గోల్కొండ ప్రాంతం అనేక పరిశ్రమలు, సుభిక్షమైన పంటపొలాలతో తులతూగుతున్నది. గోల్కొండ రాజధాని హైదరాబాద్ నగరం వజ్రాలకు ప్రసిద్ధిగాంచింది. వొక్క ఆసియాకే కాదు మొత్తం ప్రపంచానికే యిది ప్రధాన కేంద్రం. అనేక రకాలైన పరిశ్రమలతో వున్న యీ నగరంలో విదేశీవర్తకులు వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారు.

చేపలు గంతులేసే నదులతో, పలు రకాల పంటలతో ఈ ప్రాంతం అలరారుతున్నది. చేతి వృత్తులు ఉచ్ఛదశలో వున్నాయి. బంగారం, వజ్రాల నిల్వలు యూరప్‌కు ఎగుమతి అవుతున్నాయి. అడవులు యీ రాజ్యానికున్న అదనపు సంపద. కల్లు, పొగాకు పెద్దమొత్తంలో ధనాన్ని తెచ్చిపెడుతున్నవి. యింకా యేం రాయగలను యీ అందమైన నగరాన్ని గురించి. విశాలమైన పంటపొలాలు, స్వచ్ఛమైన గాలి మార్గ మధ్యలో చూశాను. గ్రామాలకు వెన్నంటి వున్న నదులు,సెలయేరులు,కాలువలు ప్రతిచోట దర్శన మిస్తున్నాయి. సాగుచేయని భూమి అంటూ కనిపించని యీ రాజ్యాన్ని మొఘలు సామ్రాజ్యప్రాంతాలతో పోల్చలేము.''

ఔరంగజేబు స్వయంగా తన తండ్రికి రాసుకున్న యీ వర్ణనలను గమనిస్తే గోల్కొండ ప్రాంతం యెంత సుభిక్షంగా వున్నదో అర్థం చేసుకోవచ్చు. కేవలం యిక్కడి సంపదను దోచుకోవాలనే వుద్దేశంతో వచ్చిన ఔరంగజేబు మొత్తం కనిపించిన సంపదనంతా దోచుకుని, సుభేదారులను నియమించి తిరుగుముఖం పట్టాడు. దీనితో సుభేదారుల ఆగడాలకు అంతులేకుండా పోయింది. సుభేదారులు, స్థానిక దొరలు,భూస్వాములకు అధికారాలు అంటగట్టి పన్నుల వసూళ్ళతో ప్రజలను దోచుకున్నారు. ప్రజలను అనేక విధాలుగా హింసించారు. నిత్యం వేధింపులకు గురిచేశారు. దోపిడీకి అలవాటు పడ్డ మొగలు పాలకులు రాజ్యపాలనపై యే మాత్రం దృష్టి సారించలేదు.

''క్రీ.శ. 1687-1724 మధ్య కాలంలో తెలుగు ప్రాంతంలో కేంద్రీకృత రాజ్య పాలన లేదు. మరాఠా తిరుగుబాట్ల వలన మొగలు పాలకులు యిక్కడ స్థిరంగా వుండలేకపోయారు. తెలుగు ప్రాంతమంతా అరాచక శక్తులు, మొగలు సైన్యాధికారుల మధ్య ఛిద్రమై వున్నది. యిది తెలుగు ప్రాంతమంతా నెలకొని వున్న రాజకీయ వ్యవస్థ.''

మొగలుల రాకతో గోల్కొండ ప్రాంతం క్షీణించడం ప్రారంభమైంది. తరచూ జరిగే యుద్ధాల వలన పరిశ్రమలు, వ్యాపారం దెబ్బతిన్నాయి. పాలనావ్యవస్థ లంచాలతో, మోసాలతో కూడుకొని అరాచకాలు ప్రబలాయి. యెంతో ప్రశాంతంగా జీవితాన్ని గడుపుతున్న యిక్కడి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి. మొగలుల పరిపాలన క్రీ.శ. 1687 నుండి క్రీ.శ. 1724వరకు సుమారు 37 సంవత్సరాలు తెలుగు ప్రాంతమంతా కొనసాగింది. యీ 37 సంవత్సరాల కాలంలో పరిపాలన అంతా సుభేదారుల చేతుల్లో నడిచింది.

బి.ఎన్. శాస్త్రి మాటలలో...

''ఈ కాలమున తురుష్కుల దురంతములను చవిచూడని గ్రామమాంధ్రదేశమున లేదనిన

అతిశయోక్తి కాదు. మతావేశపరులైన ముస్లిం సైనికులు, పరిపాలకులు, మతమౌఢ్యమున్న మహ్మదీయులు హిందూదేవాలయాలను పడగొట్టించారు. హిందూ స్త్రీలను చెరబట్టినారు. వైదికాచార వ్యవహారములను మంటగలిపినారు.హైందవ సంస్కృతినవహేళన పరిచినారు. అనేక దేవాలయములందున్న శిల్పసంపద చిన్నాభిన్నమైనది. అపురూప సౌందర్య విలసితములగు విగ్రహముల కనుముక్కులు,చేతులు,పాదములు కోల్పోయి వికారరూపమును పొందినవి. ముస్లిం పాలకులు, సైనికులు,నాయకులు గుళ్ళు గోపురములను పడగొట్టించి వాటి స్థానమున మసీదులు,దర్గాలు,ఈద్‌గాలు నిర్మించినారు. ఆంధ్రదేశముతమ స్వంత ఆస్తియని భావించి, ప్రజలను పీడించి, దోపిడీలను సాగించి, పంటపొలములను విధ్వంసమొనర్చి రాక్షసపాలన మొనర్చినారు. నాటి ప్రజలుకరువు కాటకముల ననుభవించినారు. దోపిడీలకు గురైనారు. ధన, మాన, ప్రాణములను కోల్పోయినారు. ప్రాణములరచేత పెట్టుకొని ఎప్పుడే యుపద్రవము సంభవించు నోయని బిక్కుబిక్కుమని జీవితమును గడిపినారు. దుష్టపాలనము, ప్రకృతి వైపరీత్యములు, దండయాత్రలు, యుద్ధములు, అధిక పన్నులు, పిండారీల దురంతములు, ముస్లింల దౌర్జన్యకాండ తెలుగు ప్రజలను కృంగదీసినవి.''

అప్పటివరకు యెంతో సుభిక్షంగా జీవించిన ప్రజలకు ఔరంగజేబు దోపిడీ అనంతరకాలం కూడా కలసి రాలేదు. అతివృష్టి, అనావృష్టి మధ్య ప్రజలు నలిగిపోయారు. దురదృష్టము ప్రజలను వెంటాడింది. ఔరంగజేబు గోల్కొండ మీద చేసిన దాడి తరువాత వర్షాలు లేక ప్రజలు కరువుతో విలవిల్లాడారు. వెంటనే నెలల తరబడి కురిసిన వర్షాల వలన గోల్కొండ ప్రాంతమంతా జలమయమైంది. కరువు విలయతాండవం చేసింది.

``హైదరాబాద్ నగరం మైదానాలు, ఇళ్లు, నదులు శవాలతో నిండిపోయి వున్నది. మొగలు సైన్యం కూడా దీనికి లోనయ్యింది. యెడతెరిపిలేకుండా కురిసిన వర్షం వలన నీరంతా మానవ కళేబరాలతో కలిసిపోయినది. యిలా కొన్నినెలలు సాగింది. వర్షం వెలిసిన అనంతరం ఎముకలు తెల్లని మంచుగుట్టల్లా కనిపించాయి.''

యింతటి విపత్తును అనుభవించిన ప్రజలు కోలుకోకముందే మొగలు సైన్యాలు స్వైరవిహారం చేయసాగాయి. వీరి అక్రమాలకు, దౌర్జన్యాలకు అడ్డులేకుండా పోయింది. యిలాంటి పరిస్థితిని కళ్ళారచూసి, అనుభవించి, బీదప్రజల రక్షణకోసం తన జీవితాన్నే త్యాగం చేశాడు పాపన్న. అణగారిన ప్రజలకు అండగా నిలిచి వారికి ఆప్తుడుగా నిలిచి స్వతంత్రంగా దాదాపు 20 యేళ్ళు పాలించాడు. ప్రజల మద్దతుతో క్రూరమైన మొగలు

సైన్యాలతో పోరాడి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్నాడు. గోల్కొండ కోటను అధిష్టించి యెక్కువకాలం కొనసాగలేకపోయినా, అణగారిన కులంలో పుట్టి, సాటికులాల మద్దతుతో వీరోచితమైన పోరాటాలతో రాజ్యాధికారాన్ని చేపట్టిన పాపన్న చరిత్రను వక్రీకరించి రాయడం చారిత్రక ద్రోహం.

# పాపన్న తిరుగుబాటు తత్వానికి మూలాలు

క్రీ.శ. 1650 ప్రాంతంలో అణిచివేతకు గురిఅవుతున్న గౌడ్ కులంలో పుట్టిన పాపన్నబాల్యంలో పశువుల గాస్తూ జీవించాడు. యుక్తవయసు రాగానే తల్లికోరికను గౌరవించి కల్లుగీశాడు. ఆనాటి సాంఘిక వ్యవస్థ ప్రకారం వొక సామాన్య కుటుంబంలో పుట్టిన పాపన్నలో రాజ్యకాంక్ష యెలా యేర్పడింది? యితర యే కులం వారికీ యింతటి కాంక్ష యెందుకు వుదయించలేదు? పాపన్నలో రాజ్యకాంక్ష యేర్పడటానికి ప్రధాన కారణం వొకటి కుటుంబ జీవనవిధానం, రెండు ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు. యీ రెండు కారణాలను పరిశీలించినప్పుడే పాపన్న యెలా వీరుడయ్యాడో, రాజ్యం చేపట్టి రాజు యెలా కాగలిగాడో అర్థమవుతుంది. పాపన్న ముత్తాత, తాతల కాలంలో మొదలై తండ్రుల కాలానికి కుటుంబంలో శైవమతం బాగా బలపడింది. వీరు నిత్యం శైవమతాంబీకులై,పూజలు,వ్రతాలతో మునిగి నిష్టాగరిష్ట జీవితాన్ని అను సరించే వారు.పాపన్న వంశమే కాదు. దాదాపు కింది కులాల ప్రజలందరూ శైవానికి ఆకర్షించబడ్డారు. తర్వాత కాలంలో ఐచ్ఛికంగా మతాచారాలను ఆచరించడం మొదలుపెట్టారు. అణగారిన కులాలకు సంబంధించిన యెక్కువమంది శైవమత సంప్రదాయాలను పాటించారని చరిత్ర తెలియజేస్తున్నది. అందులో భాగంగానే పాపన్న పూర్వీకులు కూడా శైవమత ఆచారాలను పాటించారని మనకు జానపద గాయకుల వలన తెలుస్తున్నది. “పాపని తాత ముత్తాతల నుండి అంతా శివభక్తులే. నియమ నిష్టాగరిష్టులే. గంగ స్నానం చేసి పచ్చునాకుల్లో తినేవారు.”

“పారేనీళ్లలో కాళ్లు కడగరు - తాటి రేకుల్లో నీళ్లు తాగరు
తాంబాకునే సుట్టదాగరు - కౌసువాసన మురుకసూడరు
కల్లు శరాబులసలే దాగరు - నిండ యిభూతి పెట్టుకుంటరు
మడిబట్టలతో వంట చేత్తరు - తడిబట్టలతో వంట చేత్తరు
కాటిరేవుని కొలుసుకుంటరు - జేజెబువ్వలు పెట్టుకుంటరు
నీతివొక్కటి దండిగున్నది - గౌండ్లకులానికి బరుకతున్నది”

ఈ రకమైన వర్ణనలను బట్టి గౌడ్‌లు యెంతటి భక్తి పరమైన ఆచార వ్యవహారాలలో మునిగి వున్నారో అర్థం చేసుకోవచ్చు. యివే కాకుండా రోజువారీ జీవితంలో శైవానికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sardar+Sarvai+Papanna](http://kinige.com/book/Sardar+Sarvai+Papanna)**

* * *